క్లుప్తంగా

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



మంగళగూడెంలో కవాతులో పాల్గొన్న పోలీసులు

ఖమ్మంరూరల్: మండలంలో మంగళగూడెం, పోలిశెట్టిగూడెం గ్రామాల్లో మంగళవారం రాత్రి పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజిరెడ్డి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన విధంగానే ఈ పార్లమెంట్ ఎన్నికలు కూడా సజావుగా జరగడానికి పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో బైండోవర్ చేసిన రౌడీషీటర్లను తిరిగి మరలా బైండోవర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఐపీఎస్ పి.మౌనిక, ఎస్‌ఐ రామారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ టీషర్ట్‌లు ఆవిష్కరణ

ఖమ్మంరూరల్: మండలంలోని కరుణగిరి వద్ద అల్లె జాయికిరణ్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన టీపీబీఎల్ ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు సంబంధించిన టీషర్ట్‌లను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కమర్తపు మురళి మంగళవారం ఆవిష్కరించారు. మొదటిసారిగా ముగ్గురు మంత్రుల పేర్లతో టీపీబీఎల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎండీ హుస్సేన్, బోజెడ్ల సత్యనారాయణ, అంజయ్య, జహీర్, ఆరీఫ్, ఉపేందర్, నవీన్, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చితికిపోతున్న చిరు వ్యాపారులు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఖమ్మంమయూరిసెంటర్: కార్పొరేట్ రంగం విస్తరించడం, ప్రభుత్వాల నిర్లక్ష్యం వెరసి చిరు వ్యాపారులు చితికిపోతున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల శ్రీనివాసరావు అన్నారు. చిరువ్యాపారులను ప్రభుత్వం ప్రత్యేక రుణాలిచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో చిరువ్యాపారులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చిరు వ్యాపారులకు గతంలో బ్యాంకులు రుణాలు ఇచ్చేవని, ఇప్పుడు ఆ రుణాలు అందించడం లేదన్నారు. బీజేపీ కార్పొరేట్ శక్తులకు అండగా నిలబడి చిరు వ్యాపారులను మింగేస్తున్నా.. సీపీఐ వారికి అండగా నిలబడి సమస్యలపై పోరాటాలు చేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎస్‌కె.సైదా, మేకల రవి, ఎండీ యూసఫ్, చిరు వ్యాపారులు నర్సింహాచారి, శేఖర్, కామేష్, సాయి, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ది ఫ్యామిలీ స్టార్
వినోద	టిల్లు 2
సాయిరాం	బడేమియా చోటే మియా
ఆదిత్య	గీతాంజలి మళ్లీ వచ్చింది
శ్రీనివాస	మంజుమ్మల్ బాయ్స్
సుందర్	లవ్ గురూ

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	5
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	2
పచ్చిమిర్చి	46		10
కాకర	40	చుక్కకూర	2
బీర	46		10
దొండ	26	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	60	గోంగూర	2
గోరుచిక్కుడు	30		10
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	24		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	46		30
క్యారెట్	40	పుదీన	1
క్యాప్సికం	76		20

-ఖమ్మం వ్యవసాయం

ఎదుర్కోలు నిర్వహిస్తున్న పండితులు





సీతారాముల కల్యాణం చూతము రారండి

నేడు సీతారాముల కల్యాణం
- చలువ పందిళ్లు ఏర్పాటు
- ముస్తాబైన ఆలయాలు

ఖమ్మంగాంధీచౌక్: అంతటా సీతారాముల కల్యాణ వేడుకల సందడి మొదలైంది హిందువులు అత్యంత పవిత్రంగా, వైభవంగా జరుపుకునే శ్రీరామనవమి ఉత్సవాన్ని నేడు(బుధవారం) సంప్రదాయ పద్ధతుల్లో శాస్త్రోక్తంగా జరిపేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 11:08 గంటల నుంచి మధ్యాహ్నం 1:38 గంటల మధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ క్రతువును జిల్లా వ్యాప్తంగా గ్రామగ్రామాన నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఎండ తీవ్రంగా ఉండడంతో భక్తుల సౌకర్యార్థం తాటాకు పందిర్లు, షామియానాలు వేసి ఏర్పాట్లు చేశారు. అంతేకాక వచ్చే భక్తుల కోసం మంచినీటి ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు ముందుకు వస్తున్నారు.

వేడుకగా ఎదుర్కోలు

నవమి వేడుకల్లో భాగంగా సీతారామచంద్రులను పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెగా సంప్రదాయ పద్ధతిలో పండితులు అలంకరించారు. అనంతరం స్వామి వారికి, అమ్మవారికి ఎదుర్కోలు ఉత్సవాన్ని జరిపారు. విశేష కార్యక్రమంగా కల్యాణ తలంబ్రాలను కలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, గాంధీచౌక్‌కు చెందిన వ్యాపారులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

విగ్రహాలకు భలే గిరాకీ..



వైరారోడ్‌లో స్వామివార్ల విగ్రహాలు

సీతారాముల కల్యాణ క్రతువు కోసం సీత, రాముడు, లక్ష్మణుడు, ఆంజనేయ స్వామి విగ్రహాలకు రంగులు అద్ది సెట్ల వారీగా మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఒక్కో సెట్లను సైజును బట్టి రూ.1,000 నుంచి రూ. 4,000ల వరకు ధర పలుకుతున్నాయి. వైరారోడ్, కమాన్ బజార్, కస్బా బజార్, గాంధీచౌక్, బైపాస్ రోడ్, ఇల్లెందు క్రాస్ రోడ్, మమతా ఆస్పత్రి రోడ్ తదితర ప్రాంతాల్లో లభిస్తున్నాయి.

ఆంబోతు బహూకరణ

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడు గ్రామానికి చెందిన ఏపూరి విజయలక్ష్మి, రవి దంపతులు రూ.40 వేలు విలువ చేసే ఆంబోతు(ఎద్దు)ను వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శ్రీ రాములవారి ఆలయానికి బహూకరించారు.

గోటి తలంబ్రాల ఊరేగింపు



సీతారామచంద్ర స్వామి ఆలయంలో గోటి తలంబ్రాలను అందిస్తున్న భక్తులు

శ్రీ లక్ష్మీ బాలాజీ సేవా సమితి ఆధ్వర్యాన తయారు చేసిన గోటి తలంబ్రాలను మంగళవారం నగరంలో ఊరేగింపు చేశారు. నగరంలోని కస్బాబజార్‌లో జలాంజనేయ స్వామి ఆలయంలో గోటి తలంబ్రాలకు పూజలు చేసి గాంధీచౌక్‌లో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలోని పండితులకు అప్పగించారు. అలాగే జలాంజనేయ స్వామి ఆలయం నుంచి పర్ణశాల రామాలయానికి చేరుకొని గోటి తలంబ్రాలను ఆలయ అర్చకులకు అందించారు. శ్రీ లక్ష్మీ బాలాజీ సేవా సమితి అధ్యక్షురాలు వడ్డే లక్ష్మి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ఖమ్మం దేవాదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షకురాలు ఆర్.సమత, భక్తులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ..



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న రవిచంద్ర

ఖమ్మంమయూరిసెంటర్: శ్రీరామ నవమిని పురస్కరించుకొని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పట్టు వస్త్రాలు సమర్పించారు. ఖమ్మం బైపాస్ రోడ్డు రాపర్తినగర్ సమీపాన ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయాన్ని ఎంపీ రవిచంద్ర మంగళవారం సందర్శించి తన గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు అందజేసి నవమి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

'నవమి'కి ముస్తాబు..



ఖమ్మంగాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన షామియానాలు, బారికేడ్లు

సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు మంగళవారం రామాలయాలను ఆలయ నిర్వాహకులు సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తుల కోసం షామియానాలు, చలువ పందిళ్లు ఏర్పాటు వేశారు. కల్యాణం అనంతరం బెల్లం పానకం, తదితర తీర్థ ప్రసాదాలను అందించనున్నారు. – సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం: కొక్కొరేణిలో ముస్తాబైన రామాలయం



కామేపల్లి: కల్యాణానికి ముస్తాబైన రామాలయం

వేద పారాయణంతో సుభిక్షం



పారాయణం ప్రాముఖ్యతను వివరిస్తున్న వేద పండితులు

ఖమ్మంగాంధీచౌక్: శ్రీనివాసాయ మంగళ వేద పారాయణం నిర్వహిస్తే అంతా సుభిక్షంగా ఉంటుందని వేద శాస్త్ర పండితులు తెలిపారు. శ్రీ శృంగేరి మహాసంస్థానం జగద్గురు భారతి తీర్థ మహాస్వామి(74వ జన్మదినం) సన్యాసం స్వీకరించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విధుశేఖర భారతి స్వామి ఆశీస్సులతో నగరంలోని మామిళ్లగూడెం గాయత్రిభవన్‌లో వారం రోజులుగా నిర్వహిస్తున్న సంపూర్ణ కృష్ణ యజుర్వేద సప్తాహ పారాయణం ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. కీసర వేద పాఠశాల అధ్యాపకులు ద్వాదశి ప్రభాకర శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వేద పండితులు వడ్లమానా లక్ష్మీనారాయణ, డాక్టర్ కె.కోదండరామాచార్యులు, తట్టా శ్రీరామనరసింహాచార్యులు తదితరులు పాల్గొని వేదారాయణం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వేద పండితులకు నిర్వాహకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాహ్మణ బజార్ శ్రీ భ్రమరాంబిక రామలింగేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకుడు సర్వదేవభట్ల సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీకి వడదెబ్బ బాధితులు

ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసిన అధికారులు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

నేలకొండపల్లి: ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో వడదెబ్బ బాధితులసంఖ్య నానాటికి పెరుగుతుంది. దీంతో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోజుకు 250 మందికి పైగా ఓపీ వస్తుంది. ఈనేపథ్యాన సీహెచ్‌సీ వైద్యాధికారి మంగ్త ఆధ్వర్యాన ఆస్పత్రిలో ఇటీవల ఓ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి అందుకు అవసరమైన పరికరాలు, మెడిసిన్, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు.వడదెబ్బ బాధితుల్లో ముఖ్యం గా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలే ఎక్కువగా ఉంటున్నారు. ఈ విషయమై డాక్టర్ మంగ్త మాట్లాడుతూ.. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని, పనికి వెళ్లే వారు గ్లూకోజ్, వాటర్ ఎక్కువగా తీసుకోవాలి, వడదెబ్బ తగిలినట్లు తెలిస్తే వెంటనే ఆస్పత్రికి రావాలని సూచించారు.

కాంగ్రెస్ హామీలతో మోసపోయారు..

బీఆర్‌ఎస్ శ్రేణుల సమావేశంలో ఎంపీలు, మాజీ మంత్రి



మాట్లాడుతున్న మాజీ మంత్రి పువ్వాడ, పక్కన ఎంపీలు, నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మిన ప్రజలు మోసపోయారని.. వంద రోజుల్లోనే ప్రజలు కష్టాలు పడుతున్నారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ ఖమ్మం అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో మంగళవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశంలో గత రెండు ఎన్నికల్లో ఒకే సీటు వచ్చినా ఉమ్మడి ఖమ్మంను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో నామ నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన పదవులు అనుభవించిన కొందరు స్వార్థపరులు కష్టకాలంలో పార్టీని వదిలిపోతుండడం సరికాదన్నారు. గత ప్రభుత్వానికి వస్తున్న పేరు ఓర్వలేక ఖమ్మం నడిబొడ్డున ఉన్న మెడికల్ కళాశాలను తరలించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఇక ఈనెల 19న జరగనున్న బీఆర్‌ఎస్ ఖమ్మం పార్లమెంట్ స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎంపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థి నాగేశ్వరరావు మాట్లాడుతూ మరోమారు తనను గెలిపించి ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని అన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నాయకులు గుండాల కృష్ణ, ఖమర్, కర్నాటి కృష్ణ, తాళ్లూరి జీవన్, బచ్చు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహానికి ముసుగు..



సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని పాకబండ బజార్ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ముసుగు తొడిగారు. మంగళవారం సాక్షి దినపత్రికలో "కోడ్'ఉండగానే తొలగిన ముసుగు'అనే శీర్షికతో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. విగ్రహానికి వెంటనే ముసుగు ఏర్పాటు చేయాలని, అలాగే నగరంలో ముసుగులు లేకుండా ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలను గుర్తించి ముసుగులు ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించడంతో ఇదిగో ఇలా ముసుగు తొడిగారు.

ఖమ్మం ఎంపీగా పోటీ



మాట్లాడుతున్న మద్దిశెట్టి అజయ్‌కుమార్

ఖమ్మం మామిళ్లగూడెం: పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం ఎంపీగా తాను నామినేషన్ వేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయ కర్త మద్దిశెట్టి అజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన ముక్తి ఆల్ ఇండియా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ తమకు మద్దతు పలికారని తెలిపారు. తెలంగాణ యూత్ జేసీ, క్రిస్టియన్, ముసిల్లం, దళిత డిపెక్స్ ఫోర్స్ రాష్ట్ర నేతలు నవీన్‌నాయక్, ఎస్‌కె.జాన్‌పాషా, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా కొనక రామదాసును ప్రకటిస్తున్నామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఎస్‌ఎస్‌యం నేత రాజులపాటి ఐలన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, సూరయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం



ఖమ్మంరూరల్: ఇంటింటి ప్రచారం చేస్తున్న కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, ఇతరులు

ఖమ్మంరూరల్/ఖమ్మంమామిళ్లగూడెం: ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ బీజేపీ శ్రేణులు మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. ఈనేపథ్యాన ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడులో మంగళవారం బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించగా.. ఖమ్మంలోని 25, 26, 37వ డివిజన్‌లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ ఆధ్వర్యాన బీజేపీ కార్యకర్తలు మోదీ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సమయాన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగడం వారిని ప్రజలను నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. తాండ్రను గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు నూకల రాంమ్మోహన్‌రెడ్డి, కోటమర్తి సుదర్శన్, కన్నేటి కోటయ్య, వీరెల్లి లక్ష్మయ్య, శ్రీకాంత్, బానియానాయక్ రామయ్య, మారుతి, శేష ఫణికుమార్‌శర్మ, పసుమర్తి సంతోష్, ధర్మేందర్ ఆకుల మురళి తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు, జేసీబీ సీజ్

కామేపల్లి: చెరువులో అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్నట్లు జేసీబీ, ట్రాక్టర్లను పోలీసులు, ఇరిగేషన్ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. గోవింద్రాలకు చెందిన ఓ రైతు ఎలాంటి అనుమతి లేకుండా మండలంలోని కొండాయిగూడెం చెరువులో జేసీబీ పెట్టి రెండు ట్రాక్టర్లతో మట్టి తరలిస్తున్నాడు. ఈ సమాచారం అందుకున్న అధికారులు తనిఖీలు చేపట్టి జేసీబీతో పాటు రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఘటనపై ఇరిగేషన్ ఏఈ వినోద్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

కుటుంబ సభ్యులకు అప్పగింత



బబ్లుకుమార్‌ను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న అన్నం శ్రీనివాసరావు, పోలీసులు

ఖమ్మం అర్బన్: బీహార్ రాష్ట్రానికి చెందిన బబ్లుకుమార్ ఇటీవల మతిస్థిమితం లేకుండా నగరంలోని శ్రీరాంనగర్ పదో లైన్ వద్ద, ఇతర ప్రాంతాల్లో ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. దీంతో విషయం పోలీసులు అన్నం సేవా ఫౌండేషన్‌కు ఆ యువకుడిని అప్పగించగా.. ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యాన అతడికి మమత ఆస్పత్రిలో వైద్య చికిత్స చేయించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. దీంతో వారు మంగళవారం ఖమ్మంకు వచ్చారు. దీంతో ఖానాపురం హవేలీ పోలీసుల సమక్షంలో బబ్లుకుమార్‌ను తల్లి ప్రమీలదేవి, భార్య అంజలికుమారి, తమ్ముడు శ్రీరామ్‌కు అప్పగించినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

జ్వర బాధితులకు మెరుగైన వైద్య చికిత్స

తిరుమలాయపాలెం: మండలంలోని హైదర్‌సాయిపేటలో జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు మంగళవారం తిరుమలాయపాలెం సీహెచ్‌సీకి తరలించారు. ఆస్పత్రిలో 24గంటల వైద్య సేవలతో పాటు ఎమర్జెన్సీ వైద్య సేవలు అందుబాటులో ఉండడంతో స్థానిక ఏఎన్‌ఎం, ఇతర సిబ్బంది జ్వర బాధితులను గుర్తించి అక్కడకు తరలించి చికిత్సలు అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓలు రామయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల శ్రమను గౌరవించాలి

ఖమ్మం స్పోర్ట్స్: తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని.. వారి శ్రమను గౌరవిస్తూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఎస్‌ఆర్ అండ్‌బీజీఎన్‌ఆర్ కళాశాల అసియేటెడ్ ప్రొఫెసర్ జర్పుల రమేష్ సూచించారు. ఖమ్మంలో మంగళవారం నిర్వహించిన డీఆర్‌ఎస్ డిగ్రీ కళాశాల క్రీడా వార్షికోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో దృఢసంకల్పం ఉంటే అపజయం ఎదురుకాదని తెలిపారు. కళాశాల కరస్పాడెంట్ వి.మోహన్‌రెడి, చైర్మన్ వి.శోభారెడ్డి మాట్లాడగా, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆతర్వాత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ టి.నాగేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన ఈ సమావేశంలో కళాశాల ఏఓ బి.వెంకటకృష్ణతో పాటు విజయ్‌కుమార్, రమణ, యాదగిరి, వరప్రసాద్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ వితరణ

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శుక్రవారపుపేటకు చెందిన పేద మహిళ సరస్వతి ఉపాధి కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యాన మంగళవారం రూ.8 వేల విలువ చేసే కుట్టుమిషన్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కృష్ణారెడ్డి, హనుమంతరావు, జనార్దన్‌రావు, డీపీసీ రావు, నాగేశ్వరరావు, క్రిష్ణమూర్తి, గోవర్దన్, దుర్గా నాగేశ్వరరావు తితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎంపీడీఓ ఎం.యర్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ పంచాయతీలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీల సంక్షేమమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి సీహెచ్. శివ తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

'భగీరథ'కు లీకులు..!





నగరంలోని ఖమ్మం-వైరా ప్రధానరోడ్డులో పుట్టకోట క్రాస్‌రోడ్డు వద్ద మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే పైపు లైన్ లీక్ అయింది. దీంతో తాగు నీరు వరదలా ప్రధాన రోడ్డు పక్కన ఇదిగో ఇలా డ్రెయిన్‌లో వృథాగా పోతోంది. రోడ్డు నిర్మాణం, డ్రెయిన్ నిర్మాణ సమయాన మూడు, నాలుగు చోట్ల పైపు లైన్ దెబ్బతిని నీరు వృథాగా పోతోందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తాగు నీటి కోసం అల్లాడుతున్న ప్రజల కష్టాలను గుర్తించి లీకులకు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు. - ఖమ్మంఅర్బన్

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎస్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957